## ఎంపి ఈటలకు బిజెపి నాయకుల వినతి



ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శవపరీక్షలు (పోస్టుమార్టం) నిర్వహించేలా చర్యలు తీసుకో వాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు సోమవారం ఆయన నివాసంలో మేడ్చల్ బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రి లో సుమారు 40 సంవత్సరాలుగా శవ పరీక్షలు నిర్వహించేవారని, గత రెండు సంవత్సరాలుగా వాటిని నిర్వహించడం లేదని వినతిలో వారు పేర్కొన్నారు. దీంతో మేడ్చల్‌తో పాటు సమీప గ్రామాల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభా కర్‌రెడ్డి, మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్ష/డు రాజు, బిజెవైఎం మున్సిపల్ అధ్యక్ష/డు వంశీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి కూలీల పొట్టగొడుతున్న కేంద్రం : వెంకట్ రాములు

**షాద్‌నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులతో రెక్కల కష్టాన్ని చేయించుకొని పొమ్మనలేక పొగపెడుతున్నట్టు నిధులు మంజూరు చేయడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు విమర్శించారు. సోమవారం షాద్‌నగర్ నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కూలీల వారాల బిల్లును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్, జులై నుండి ఇప్పటి వరకు పనిచేసిన కూలీలకు డబ్బులు రాలేదని, బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం స్పందించి ప్రతివారం కూలీ డబ్బులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చట్టంలో మార్పులు చేసి రోజువారీ కూలీ ఆరు వందల రూపాయలకు పెంచాలని, పనిదినాలు రెండు వందల రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కన్వీనర్ శ్రీనునాయక్, మహిళ కన్వీనర్ బి.పద్మ, జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కొలన్ సుష్మామ హేందర్‌రెడ్డి

## ఆదర్శ మున్సిపాలిటీగా శంషాబాద్ : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**శంషాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** శంషాబాద్ పురపాలక సంఘం లోని వివిధ వార్డుల్లో పూర్తిచేసిన అభివృద్ధి పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సోమవారం ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మామహేందర్‌రెడ్డి వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావుతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. చిన్నగొల్లపల్లి కౌన్సిలర్ చిన్న అశోక్ వార్డులో నిర్మించిన సిసి రోడ్డుకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఎనిమిది నెలల్లో శంషాబాద్‌లో 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని వివరించారు. చెన్న అశోక్ కోరి క మేరకు మరో రెండు కోట్ల రూపాయలు మంజురు చేయడానికి కృష్ణ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గొల్లపల్లి అభివృద్ధికి ప్రత్యేకంగా నిధు లు కేటాయించనున్నట్లు ప్రకాష్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గణేష్ గుప్తా కొడిగంటి చంద్రారెడ్డి నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ కౌన్సిలర్లు జహంగీర్‌ఖాన్ అజయ్ స్థానిక నాయకులు కొలను మహేందర్‌రెడ్డి పగడాల శ్రీనివాస్ గౌడ్ కర్ణం జ్ఞానేశ్వర్ యాదవ్ అంజాద్ తాజ్‌బాబా చేవెళ్ల ప్రసాద్ అస్లాం ఖాద్రీ ప్రశాంత్‌రెడ్డి సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నందిగామ మండలానికి సంబంధించిన 34 మంది లబ్దిదారులకు 34 లక్షల 3 వేల 944 రూపాయల షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. నందిగామ మండలంలోని వీర్లపల్లి, నందిగామ, చేగూరు, బండోనిగూడ, నర్సప్పగూడ, మొదళ్ళగూడ, మేకగూడ, పిట్టలగూడ, రంగాపూర్, శ్రీనివాసులుగూడ, ఈదులపల్లి, బుగ్గోనిగూడ, బండోనిగూడ, వెంకమ్మగూడ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు ఒక్కొక్కరికి ఒక లక్ష నూట పదహారు రూపాయల చొప్పున చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ మనం చేసిన మంచిపనులే ఎప్పటికీ గుర్తుంటాయని తెలిపారు. గత పది సంవత్సరాలుగా సాధ్యం కానీ రుణమాఫీ అమలు కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తక్కువ వ్యవధిలోపే ముప్పై వేల కోట్లను సమకూర్చి రైతులను అప్పుల బారి నుండి భారీ ఊరట కల్పించామన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్, నర్సప్పగూడ కృష్ణ, నవీన్‌గౌడ్, శ్రీహరి గౌడ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసన ర్యాలీ

**దౌల్తాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో సోమవారంరోజు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ హిందూ ధార్మిక ప్రచారక్ మహర్షి శ్రీ రఘోత్తమచారి, హిందు సంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

**కొందుర్గు, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :** విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పే పాఠశాల అభున్నతి కోసం గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు గ్రామస్థులు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. సోమవారం స్థానిక దళితవాడ ప్రాథమిక పాఠశాల ఆవరనలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమా తవేశంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రధానోపాధ్యాయునిగా విధులు ఎంతో అంకిత భావంతో నిర్వర్తించిన బండారి ప్రేమ్‌కుమార్‌ను ఉపాధ్యాయురాలను పూలమాలు శృాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేపటేల్, ఉపాధ్యాయ బృందం వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, వివిధ పార్టీల నాయకులు రామగళ్ల సుందర్, బోరిగ నరేందర్, బోజిగారి శ్రీను, జిల్లెళ్ల ప్రవీణ్, ఆకుల మాణయ్య, దుర్గని శ్రీను, ఎం.పెంటయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రేమలత, పరిమల, సామాజిక కార్యకర్త సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు ప్రతీక్ జైన్, శశాంక్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు**



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రజల నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సుమారు 150 ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజల నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ధరణి, భూ సర్వే ,ఆసరా పెన్షన్‌లకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుం టామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఇంచార్జీ అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 160 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను వింటూ కలెక్టర్ శశాంత్ మరియు అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్‌రెడ్డిలతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

### ప్రజావాణికి 73 ఫిర్యాదులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 73దరఖాస్తులు అందినట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు ప్రజల నుంచి దరఖాస్తులను, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ శశాంత్, అధికారులు

# పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేయాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిఆర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో విఐపీలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వేదికను అందంగా అలంకరించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈవోను ఆదేశించారు. స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా పరిషత్ సిఈవో కృషారెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



అమ్మఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. సోమవారం జిల్లా సమాఖ్య భవనంలో జిల్లా సమాఖ్య అధ్యక్షుడుతో ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొని జిల్లాలో అన్ని మండలాల వారీగా వారి పరిధిలో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరోగతిపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం కాకుండా పిల్లలకు ఉపయోగ పడేవిధంగా పనులు చేయించాలని ఆదేశించారు. మండలం వారిగా మండల సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలని మండల సమాఖ్య అధ్యక్షుడు ఆదేశించారు. ఒక్కొకక్కరికి ఎన్ని స్కూల్స్ ఉన్నాయి, ఇప్పటి వరకు ఎంత బడ్జెట్ మంజూరు అయినది మీ బడ్జెట్‌ను బట్టి ఎన్ని స్కూల్స్‌లో ఎన్ని రూమ్‌లలో పనులు పూర్తి చేశారని, మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి స్కూల్ వారిగా తాగునీరు, టైలెట్స్, లైట్స్, ఫ్యాన్స్ , మైనర్ మేజర్ రిపేరుకు అయిన ఖర్చుల వివరాలు సబ్మిట్ చేయాలన్నారు. మహిళా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి సౌజన్యంతో స్కూల్ (యూని ఫార్మ్) దుస్తుల తయారిలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేసి విద్యార్థులు అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్కూల్స్‌కు అందజేయాల్సిన లైట్స్, ఫ్యాన్స్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ శ్రీనివాస్, అడిషనర్ డిఆర్‌డివో సరోజ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, ఐకెపి సమాఖ్య అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బాలమల్లేశ్**



కలెక్టరేట్‌లో డిఆర్ఓ హరిప్రియకు వినతిపత్రాన్ని అందజేసిన బాలమల్లేశ్, జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగ కులగణన చేపట్టాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు, బిసి హక్కుల సాధన సమితి ఇన్‌చార్జి ఎన్.బాలమల్లేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్ఓ హరిప్రియకు సిపిఐ నాయకుల బృందం కలిసి వినతిపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఇన్‌చార్జి ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగ కులగణనను చేపట్టాల్సిన అవసరం ఉందని, తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ ఈ విషయంపై జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయటం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తే బిసి హక్కుల సాధన సమితి పోరాటాన్ని ఉధృతం చేస్తుందన్నారు. బిసిలకు ఉపాధి కల్పించాలని, బిసిలకు రుణాలు మంజూరు చేయాలని, బిసి బందును అమలు చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు జనాభాకు అనుగుణంగ బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్నారు. కేంద్రంలో బిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, జిల్లా నాయకురాలు కె.మహాలక్ష్మి, కె.నాగజ్యోతి, టి.రాములుగౌడ్, డిజి నరేంద్రప్రసాద్, నిమ్మల నర్సింహ్మా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**



డ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతున్న పానుగంటి పర్వతాలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆటో కార్మికులు సూరంగుట్ట ఆటో యూనియన్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సంఘం అధ్యక్షుడు బి. సురేష్ తెలిపారు. అనంతరం తుక్కుగూడ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో ఏఐటీయూసీ యూనియన్ జెండాను ఆవిష్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హాజరై ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆటో కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 1988లో రోడ్డు రవాణా చట్టం తీసుకువచ్చిందని, అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు మరియు ఆటో డ్రైవర్లకు వెసులుబాటు కల్పించేందుకు చలాన్లు తక్కువగా ఉండేవని అన్నారు. బీజేపీ అధికారంలోని వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 2019లో నూతన రోడ్డు రవాణా చట్టాన్ని తెచ్చిందని, ఈ చట్టాన్ని రాష్ట్రాలు అమలు చేస్తే ఏ ఒక్క డ్రైవర్ కూడా రోడ్డు మీద వాహనాన్ని నడిపే పరిస్థితి ఉండదని, ఈ చట్టాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఏ విధంగా అయితే సంక్షేమ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసినట్లుగానే ఆటో డ్రైవర్లకు, క్యాబ్ డ్రైవర్లకు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్లు అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహాలక్ష్మీ పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిందని, దీంతో ఆటో డ్రైవర్లకు, క్యాబ్ డ్రైవర్లకు ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం చెప్పినట్లుగా సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే కట్టాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన ఆటో డ్రైవర్లకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని డ్రైవర్లందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి, జిల్లా కార్యదర్శి బి.దత్తు నాయక్, వనంపల్లి జైపాల్‌రెడ్డి, చందు యాదవ్, నరేందర్, సురేష్, లాలూ నాయక్, రాజు, భాను, నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## చౌదర్పల్లిలో మరోసారి వీధి కుక్కల స్వైరవిహారం

### పదకొండు మేకలను చంపిన కుక్కలు



మృతి చెందిన మేకల దృశ్యం

**తలకొండపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త** చౌదర్పల్లి గ్రామానికి చెందిన బిజినపల్లి వెంకటయ్య బైండ్ల చెందిన 11 మేకలను కుక్కలు ఉదయం 9గంటల సమయంలో మేకలనన్నింటిని కుక్కలు కలిసి చంపేశాయి. ఉదయం 6 గంటల సమయంలో రైతులు వచ్చి చూడగా ఆ టైంలో భాగానే ఉన్నాయి. 8, 9 గంటల సమయంలో వెళ్లి చూడగా కుక్కలు 11 మేకలను చంపేశాయి. గ్రామస్తులు అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి కుక్కల బెడద నుంచి పశుపోషణను కాపాడాలని రైతులు అధికారులకు తెలియ జేశారు. నిన్న రాత్రి కూడా ఐదు మేకలను కుక్కలు చంపేశాయి. మరోసారి ఇదే సమస్య రిపీట్ అయితే ఊరుకునేదిలేదని అధికారులను గ్రామస్తులు హెచ్చరించారు. రైతన్నలు పరామర్శించి ప్రభుత్వ నుంచి తగినంత ఆర్థిక సాయం వచ్చే విధంగా చూడాలని గ్రామ రైతులు కోరారు. ఎన్నిసార్లు అధికారులకు తెలియ జేసిన కుక్కల బెడదను ఎవరు పట్టించుకోవట్లేదని రైతు బిజినపల్లి వెంకటయ్య తెలియజేశారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**-కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ సునీత**



కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమీషనర్ జి.సునీతను సత్కరిస్తున్న ఎఐటియుసి హైదరాబాద్ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నరసింహ, కమతం యాదగిరి తదితరులు

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారాన్ని అందిస్తానని కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ జి.సునీత అన్నారు. సోమవారం ఎఐటియుసి హైదరాబాద్ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నరసింహ, కమతం యాదగిరి, వర్కింగ్‌ప్రెసిడెంట్ పి.వెంకటయ్య, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్‌ల బృందం నూతనంగా బాధ్యతలను స్వీకరించిన జెసిఎల్‌ను కలిసి అభినందించారు. జంటనగరాల్లో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను నిత్యం దృష్టిసారించి కార్మికులకు మేలు చేసేపద్దతిలో కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో అనేక రంగాల్లో విస్తరించి ఉన్నటువంటి సమస్యలను నిత్యం అధ్యయనం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. ఇందుకు ఎఐటియుసి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు.

## గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్

**-నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ**

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ అని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ అన్నారు. సోమవారం గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్.రంగనాథన్ జయంతి కార్యక్రమం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. గ్రంథాలయ ఉద్యమంలో అనేకమంది పాలపంచుకున్నారని అన్నారు. ఆయన జయంతి రోజున జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకోవడం విశేషమని అన్నారు. కార్యక్రమంలో గ్రేడ్-1 గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి, సంస్థ కార్యాలయం, సాంకేతిక, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

## తార్నాకలో బిజెపి తిరంగా బైక్ ర్యాలీ



తార్నాకలో తిరంగ యాత్ర బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న మేకల సారంగపాణి

**తార్నాక, ఆగస్టు 12 ప్రభాతవార్త:** బిజేపీ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు అనిత ఆద్వర్యంలో తార్నాకలో తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్పొరేటర్‌లు సుప్రియ గౌడ్, సుచిత్ర, దీపికా, కంటెస్టెడ్ కార్పొరేటర్‌లు మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, మేకల సుజాత, అనూష, సరోజ, లక్ష్మిదిలారి, యాదమ్మ, దీపికా ముదిరాజ్, రాజు, రాము వర్మ, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ప్రతిభకనబర్చడం అభినందనీయం : తలసాని



అథ్లెటిక్స్ లో మెడల్ సాధించిన ఏఎస్ఐ శ్యామలను అభినందిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త:** విధి నిర్వాహనతో పాటు అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న మెడల్స్ సాధించడం అభినందనీయమని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సైఫాబాద్‌లో ట్రాఫిక్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్యామల గత నెల 12,24 తేదీల్లో ఆమెరికాలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో భారత్ తరుపున శ్యామల బ్రాంజ్ మెడల్‌ను గెలుచుకుంది. సోమవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తాను అథ్లెటిక్స్‌లో గెలుచుకున్న బ్రాంజ్ మెడల్‌ను సాధించుకున్నానని వివరించగా శ్యామలను అభినందించారు.

## రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజికవర్గాల అభ్యున్నతికి కృషి

**-తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి శ్రీనివాస్**



తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన వారి అభ్యున్నతి కోసం తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ అన్నారు. సోమవారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వక్కలంక శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర నిర్వాహక అధ్యక్షుడు మోతుకూరి రామేశ్వరరావు, గౌరవ సలహాదారు బోరుబట్ల హనుమంతచారి, ప్రధాన కార్యదర్శి గాడిచేర్ల నాగేశ్వర సిద్ధాంతి, కోశాధికారి సముద్రాల విజయసారధి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, క్రమశిక్షణా కమిటీ చైర్మన్ నిమిలి కొండ కిరణ్ తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు. పేద బ్రాహ్మణులకు అండగా ఉంటూ వారికి తోడ్పాటును అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో సమాఖ్య గ్రేటర్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్, వంశీ, శశిధర్, మహిళా ప్రతినిధులు కల్పవల్లి, లోకవాణిశ్రీ,జయతులసి,అనీల్,భాస్కరమూర్తి,రఘునందన్, విజయలక్ష్మి , జయప్రకాశ్, స్వరూప్‌రాజ్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## బోయిన్ చెరువు పనులను వెంటనే ప్రారంభించాలి : ఎమ్మెల్యే మాధవరం

**బేగంపేట ఆగస్టు 12,ప్రభాతవార్త**

పెండింగ్ లో నిల్చిపోయిన బోయిన్ చెరువు పనులను సత్వరమే ప్రారంభించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు.కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్‌బోయిన్ పల్లి లో సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధికారులతో కల్సి బోయిన్ చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి చేసిన బోయిన్ చెరువు పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో గుర్రపుడెక్క పేరుకుపోయి దోమలతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని,జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్‌కు ఫిర్యాదు చేసామన్నారు.ఫిర్యాదు మేరకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమీషనర్ అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను అధికారులతో చర్చించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.రాబోయే బతుకమ్మ,దసరా పండుగలను మరియూ వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని చెరువు పనులను ముమ్మరం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్,నరేంద్రగౌడ్, మక్కల నర్సింగ్‌రావు.ఇజాజ్,హరినాథ్ పాల్గొన్నారు.



బోయిన్‌చెరువు పనులను పరిశీలిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

## రాష్ట్రపతి కార్యాలయం నుండి ఆకర్షణకు ఆహ్వానం

**సంజీవరెడ్డి నగర్,**

**ఆగస్ట్12, ప్రభాతవార్త**

భారత రాష్ట్రపతి కార్యాలయం నుండి సతన్‌నగర్ లోధా అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న కేరళకు చెందిన సతీష్ కుమార్తె ఆకర్షణకు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆహ్వానం అందిందని సతీష్ తెలిపారు. ఈ అవకాశాన్ని పొందినందుకు వారు చాలా గర్వంగా సంతోష:గా ఎంతో ఉత్సాహంగా ఉన్నామని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆకర్షణ కూడా హర్ ఎక్స్‌లెన్సీ, ప్రెసిడెంట్ ద్రౌపది ముర్మతో కలిసి భోజనం చేసే ప్రత్యేక గౌరవాన్ని పొందుతుందని తెలిపారు. భారత దేశం అంతటా ఎంపిక చేయబడిన 23మంది వ్యక్తులలో ఆకర్షణ ఎంపికైందని తెలిపారు.

## ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ 50వ వ్యవస్థాపక దినోత్సవం

నాంపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ తన 50వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అనేక అకడమిక్, నాన్ అకడమిక్ సెషన్స్‌తో ఘనంగా నిర్వహించుకొన్నట్లు చాప్టర్ ఛైర్మన్ సిఎస్ గామిని లక్ష్మీనారాయణ గుప్తా తెలిపారు. ఇందులో భాగంగా కెరీర్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, విద్యార్థుల కోసం పారిశ్రామిక సందర్శన, ఆరోగ్య శిబిరంలతోపాటు ఇన్‌స్టిట్యూట్ సభ్యులు, విద్యార్థులు ఆగస్టు 1 నుండి 15వ తేదీవరకు 15రోజులపాటు రక్తదాన శిబిరం చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే కరో వర్సెస్ కంపెనీల చట్టం 2013 అనే అంశంపై అకడమిక్ సెషన్‌ను రెండు విభాగాలుగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదాయపు పన్నుశాఖ కమిషనర్ జీవన్‌లాల్ లావిడియా మాట్లాడుతూ స్థూలస్థాయిలో పరిశ్రమలో కంపెనీ సెక్రటరీలు పోషించిన పాత్రను తెలుపుతూ కంపెనీ సెక్రటరీలు కార్పొరేట్ గవర్నెన్స్ వ్యవహారాలు, కార్పొరేట్ వ్యూహాలలో నిపుణులు వారి పాత్రను విశదీకరించారు. ఈ వేడుకల్లో ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి.పట్నాయక్, ఐసిఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సిఎస్ రాజవో లు వెంకటరామన్, ఐసిఎస్ఐ-ఎస్ఐఆర్‌సి కార్యదర్శి సిఎస్ మహదేవ్ తిరినగరి, చాప్టర్ కార్యదర్శి సిఎస్ శిల్పాబంగ్, టి.లలితాదేవి, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చివరిగా ఛైర్మన్‌లు, కార్యదర్శులు, వృత్తిలోని సీనియర్ సభ్యులు, మాజీ నాయకులను ఘనంగా సన్మానించారు.

# హత్య కేసుల్లో పరారీలో ఉన్న నిందితుడు అరెస్టు

**సంజీవ్‌రెడ్డి నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త**

హత్యకు గురై మరణించిన నీలి వెంకట రమణ కేసు గురించి సోమవారం ఎస్సార్‌నగర్ ఏసీపీ వెంకటరమణ ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీర్‌పేట్ లోని బల్కంపేట రోడ్డు వైపు హనుమయోగ లక్ష్మీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి బాలుర వసతి గృహం రెండవ అంతస్తులో రూమ్ నెంబర్ 10లో హాస్టల్‌లో ఉంటున్నటువంటి నీలి వెంకటరమణ (38) రవీంద్ర భారతి పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. గత నెల 27వ తారీఖున దాదాపు 11గంటల సమయంలో హత్యకు గురైన వెంకటరమణ అతని రూమ్మేట్స్ కలిసి భోజనం చేశారని అనంతరం వారి బెడ్లపై వారు పడుకొని నిద్రిసునతన్న సమయంలో మద్యం తాగి వచ్చినటువంటి కింజంగి గణేష్(27) తలుపు వేసుకుని పడుకొని ఉన్న వెంకటరమణను లేచి డోర్ తీయమని కాలుతో డోర్‌ను తన్నుతూ శబ్దాలు చేస్తూ డోర్ కోరడం, తాగి ఎందుకు వస్తున్నావ్ అని గణేష్‌ను అడిగినందుకు ప్రణాళిక ప్రకారమే హత్య చేయడానికి పూనుకున్నట్లు తెలిపారు. ప్లాన్‌లో భాగంగానే చాకుతో పొడిచి హత్య చేసి, గణేష్ వేరే రాష్ట్రానికి వెళ్లిపోయి, అక్కడ ఉండటానికి ఎక్కడ కుదరకపోవడంతో మళ్లీ తిరిగి హైదరాబాద్ వచ్చాడు. ఈ క్రమంలో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఈ జంగయ్య, ఎస్సార్‌నగర్ పోలీసు బృందం సంయుక్తంగా సోమవారం కూకట్‌పల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఇ.జంగయ్య, ఎస్సార్ నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.



విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ వెంకటరమణ

## మహిళా వైద్యురాలిని హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

కోల్‌కత్తాలో మెడికల్ కళాశాలలో మహిళా వైద్యురాలిని కిరాతకంగా హతమార్చిన నేరగాళ్ళను కఠినంగా శిక్షించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లక్ష నాయుడు డిమాండ్ చేశారు. మనం ఏలాంటి సమాజంలో ఉన్నాం ?, విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యురాలిని కిరాతకంగా హతమార్చిన సంఘటన మానవ సమాజానికి సిగ్గు చేటని, ఇంతటి ఘోరానికి పాల్పడిన నేరగాళ్ళను కఠినంగా శిక్షించకపోతే సమాజానికి చట్టాలపైన ప్రభుత్వాలపైన నమ్మకం ఉండదని, కిరాతకులు పెరిగిపోతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి కంప్యూటర్ యుగంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయో డాక్టర్లు ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. పని ప్రదేశాల్లో పటిష్టమైన భద్రత లేకపోవడమే కారణమా? లేక సరైన విద్యా లేకపోవడం వల్ల పిల్లల మనస్తత్వం యొక్క సరికాని అభివృద్ధి లేదా సహచరుడు మానవుని పట్ల సానుభూతి లేకపోవడమా ? లేదా విస్తారమైన సామాజిక ప్రతికూల ఆలోచనా ప్రభావం ? ఇక్కడ ఎవరిని నిందించాలని లక్ష నాయుడు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రభుత్వ సహకారంతో ఆసుపత్రి యాజమాన్యం అధికారికంగా అన్ని చట్టాలను పూర్తి చేసి మహిళా వైద్యురాలికి న్యాయం చేయాలని, ఆమె కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలను కాపాడే వైద్యులకే భద్రత లేకపోతే మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు.

ఈ విషయంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుని మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో హెచ్ఐవి కేసులలో యువతే అధికం

**-రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి**



ప్రసంగిస్తున్న రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో హెచ్ఐవి కేసులలో యువత అధికంగా ఉన్నారని, ఇది మంచి దికాదని రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి ఆందోళన వ్యక్తం చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని ప్రారంభించిన అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. యువత పెడదారిన పడకుండా మంచి ఆరోగ్యవంతమైనటువంటి అలవాటును కలిగి ఉండి హెచ్ఐవిని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంస్థ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ ఐఇసి వి.రవి కుమార్, జాయింట్ డైరెక్టర్‌లు చంద్రారెడ్డి, వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల డైరెక్టర్ రాజేష్‌కుంద్ర, ప్రిన్సిపాల్ శేఖర్, సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జె.డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై సంవత్సరాల తరువాత సిసి రోడ్డుకు మోక్షం

**నాచారం, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

సుమారు 30 సంవత్సరాల తరువాత నాచారం వార్డు కార్యాలయం నుంచి కల్లు కంపోండ్ వరకు తిరిగి తార్నాక బార్డర్ రోడ్డు వరకు ఎట్టకేలకు సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎట్టకేలకు ప్రారంభించారు. కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తీసుకున్న ప్రత్యేక చొరవతో రూ. 65 లక్షల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, విఠల్ యాదవ్, టేకుపల్లి రమణా రెడ్డి, రాంచందర్, గణేష్, కట్ట బచ్చన్న గౌడ్, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రాణాలను తీస్తున్న కుక్కలను నియంత్రించాలి

**సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

వీధికుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, నగరంలో కుక్కల దాడులతో అనేక మంది ఆసుపత్రుల పాలవుతున్నారని గుర్తు చేశారు. పిసికందులను వీధి కుక్కలు చీల్చి ప్రాణాలను తీసిన సంఘటనలు కళ్ళముందే జరుగుతున్న పాలకులు పట్టించుకోకపోవడం ఏలా ? అని ఆయన ప్రశ్నించారు. వీధి కుక్కల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆసుపత్రులలో బాధితులకు అవసరమైన మందుల అందుబాటులో ఉంచాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## మహాత్మ నగర్‌లో ఘనంగా మహంకాళి వార్షికోత్సవ వేడుకలు

**కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 6వ వార్డు మహాత్మ నగర్‌లోని శ్రీ మహంకాళి ఆలయ 16 వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాద్రి, ప్రేమ్ ముదిరాజ్, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

### పలహార బండి ఊరేగింపులో కాంగ్రెస్ నేతలు



కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త: బోనాల వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి లోహియ నగర్ శివ, మహేశ్, సాగర్, రాము, వేణు, కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరబోయిన బద్రినాథ్ యాదవ్, ఆర్.డి. నాగేశ్ యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంబేద్కర్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** యువత ఆరోగ్యంగా ఉంటూ మంచిఅలవాట్లను కలిగి ఉండి హెచ్ఐవిని నిర్మూలించాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ కళాశాల నుంచి సుందరయ్య విజ్ఞానకేంద్రం వరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని హైమావతి ప్రారంభించి ప్రసంగించారు. సంస్థ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ జెండా ఆవిష్కరించి ప్రారంభించి ప్రసంగించారు. కళాశాల డైరెక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, ఎన్.కుమారస్వామి, మహిళావిభాగం ప్రతినిధి ఎన్.స్వప్న, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును రీకాల్ చేయాలి



అభివాదం చేస్తున్న మాల సంక్షేమ సంఘం నాయకులు

**సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రీకాల్ చేయాలని మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లను మార్పులు చేయకుండా రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ పొందుపరిచి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రతి సందర్భంలో రాజ్యాంగాన్ని చేతుల్లో పెట్టుకుని తిరుగుతున్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తూట్లు పొడిచే విధంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పుపై వెంటనే తన వైఖరిని స్పష్టం చేయాలని, అలాగే అన్ని రాజకీయ పార్టీలు కూడా తమ వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 21న జరిగే 'భారత్ బంద్'కు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ బంద్‌లో ఎస్సీ, ఎస్టీ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌ల పట్ల పూర్తి చిత్తశుద్ధితో రాజ్యాంగ బద్ధంగా నడుస్తామని ప్రకటిస్తున్న మోదీ రాజాంగానికి వ్యతిరేకంగా వచ్చిన ఈ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో సంఘం నాయకులు రావుల విజయ్‌కుమార్, సి.హెచ్.ఆంజనేయులు, దాసరి విశాల్, కె.లావణ్య,ఎం.వేణుగోపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి



సునీతకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎఐటియుసి నేతలు

**సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** జంటనగరాల్లో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం దృష్టి సారించి కార్మికులకు మేలు చేయాలని హైదరాబాద్ జంటనగరాల జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు నూతనంగా నియమితులైన జి.సునీతకు ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం నగర అధ్యక్షుడు ఎం.నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి కార్మిక శాఖ కార్యాలయంలో ఆమెను కలిసి బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆమెకు వివరించారు. రాబోయే రోజుల్లో అనేక రంగాల్లో విస్తరించి ఉన్నటువంటి సమస్యలను నిత్యం అధ్యయనం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఇందుకు ఎఐటియుసి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను నూతనంగా నియమితులైనందున కార్మిక వర్గ సమస్యలపై చర్చించి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఆమెను కలిసిన వారిలో ఎఐటియుసి నాయకులు పి.వెంకటయ్య, బొడ్డుపల్లి కిషన్ తదితరులు ఉన్నారు.

## మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్.ప్రసాద్ తండ్రి కన్నుమూత

**-మృతదేహానికి కెటిఆర్ నివాళులు**



నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, చిత్రంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్.ప్రసాద్ తండ్రి జస్టిస్ బండశ్రీహరి సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బిఎస్.ప్రసాద్ ఇంటికి వెళ్లారు. బండ శ్రీహరి పార్థివదేహానికి కెటిఆర్ నివాళులు అర్పించి బిఎస్.ప్రసాద్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బండ శ్రీహరి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. కెటిఆర్ వెంట ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, పార్టీ రాష్ట్ర నాయకుడు ఎంఎన్.శ్రీనివాస్‌రావు, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, యువనేత ముఠాజైసింహ, మీడియా ఇంచార్జ్‌ముచ్చకుర్తిప్రభాకర్, పలువురు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర హైకోర్టుకు చెందిన పలువురు పూర్వ న్యాయమూర్తులు, న్యాయవాదుల, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు బండ శ్రీహరి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.



బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## అంగన్‌వాడీ కేంద్రాలకు సహకారం



**అత్తాపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు దాతల సహకారం అభినందనీయమని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు సిద్ధిరాల సంతోష్ సహకారంతో వాటర్ బబుల్స్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి,ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన వాటిని సమకూర్చడం అభినందనీయం అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ....నవ యువ యూత్ క్లబ్ అంగన్‌వాడీ కేంద్రాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని మౌలిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు.అంగన్‌వాడీ అభివృద్ధి తోడ్పాడుతున్నారని వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారుఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కనకవ్వ, అనిత,మాధవి,సుజాత,స్వప్న,సంగీతలు,పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యాలయంలో గ్రంథ పాలకుల దినోత్సవం



**అత్తాపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్‌లో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం-2024ను సోమవారం ఘనంగా నిర్వహించారు.పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డా.ఎస్.ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. యూనివర్సిటీ లైబ్రేరియన్ డా.ఎన్.పి రవి కుమార్, రంగనాథన్ గ్రాంధాలయం యొక్క ఉపయోగం,దాని ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ,కెఎంసిలో పనిచేస్తున్న టెక్నికల్ స్టాఫ్,రిసెర్చ్ స్కాలర్స్,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డా.రంగనాథన్‌కు ఘన నివాళి అర్పించారు.పద్మ శ్రీ డా.రంగనాథన్ గ్రంథాలయ సేవలకు గుర్తింపు తెచ్చారు.రంగనాథన్ గ్రంథాలయ సేవలక చేసిన కృషిని పురస్కరించుకొని ఆయన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం లైబ్రేరియన్ డే ని జరుపుకుంటున్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పుల్ ఇన్‌చార్జీ యూనివర్సిటీ లైబ్రరియన్ డా.ఎన్.పి రవి కుమార్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా రవి కుమార్ పద్మశ్రీ డా.రంగనాథన్ గ్రంథాలయ సేవల గురించి యూనివర్సిటీ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ టెక్నికల్ అసిస్టెట్ డి.వి సత్యనారాయణ, సూపరిడెంట్ సుధాకర్,రాము,ఆంజనేయులు,పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో వన మహోత్సవం



**అత్తాపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** పచ్చదనం పెంపొదించే ఉద్దేశ్యంతో వరి పరిశోధన సంస్థ,నేల ఆరోగ్య యాజమాన్య సంస్థ రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రెండు పరిశోధన సంస్థలలో పనిచేసే శాస్త్రవేత్తలు నాన్ టిచింగ్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ...రాబోయే తరాలకు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా.మాధవి,ఎన్ఆర్‌జి ప్రధాన శాస్త్రవే డా.వర్మ ,వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డా.క్రిష్ణ, చంద్రమోహన్,పవన్ చంద్రారెడ్డి,సుకృత్ కుమార్,కిరణ్ బాబు,నాన్‌టిచింగ్ సిబ్బంది రాజు,నర్సింగ్ రావు,యాదయ్య, రమేష్,జహింగీర్,అంజన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా శనివారం వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించారు.రాజేంద్రనగర్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన నరేందర్ రెడ్డి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## శాస్త్రీయ కళారూపాలను సుసంపన్నం చేసుకోవాలి

**-కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత అభినవ సత్యభామ కళాకృష్ణ**

**నాంపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** భారతీయ శాస్త్రీయ కళలు, కళారూపాలు భారతజాతి వారసత్వ సంపదని, వాటిని సుసంపన్నం చేసుకోవడంతోపాటు ఆయా కళాకారులను ప్రోత్సహించాలని ప్రఖ్యాత నాట్యగురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత అభినవ సత్యభామ డా. కళాకృష్ణ, అభినవ మాతాంగి పద్మశ్రీ డి.ఉమామహేశ్వరి దంపతులు అన్నారు. నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీరాధిక మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, యువకళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో నెలానెలా నిర్వహిస్తున్న కళారాధనను సంస్థ శిష్యబృంద వివిధ అంశాలతో అద్భుత నృత్యప్రదర్శనలు కావించి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కళాకృష్ణ, ఉమామహేశ్వరిలు, విశిష్ట అతిథులు గురువు అంజుబాబు, లంక లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసాప్రతాలను బహూకరించి నాట్యగురువులను ఘనంగా సన్మానించి ఎంతగానో ప్రశంసించారు. నాట్యరత్న మాడభూషిణి రమణి సిద్ది ప్రతీనెలా ఈకార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ కళలను, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని ఆమె కళాసేవను కొనియాడారు.



## కుమార్‌యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలి
### సిఎల్ శ్రీనివాస్‌యాదవ్

**తలకొండపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం చంద్ర ధన గ్రామ బిఆర్ఎస్ నయకుడు కటికెల మల్లేష్ యాదవ్ సోదరుడు కుమార్‌యాదవ్ నిన్న సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిల్ శ్రీనివాస్‌యాదవ్ కుమార్ మృతదేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించి వారికుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల విజయ్‌కుమార్‌రెడ్డి రాములు బోస్ వెంకటయ్య లింగం గౌడ్ నాయకులు జంగయ్య గౌడ్ శేఖర్‌యాదవ్ యాదయ్య యాదవ్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

**తలకొండపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త** వరకట్నం వేధింపులతో ఓ వివాహిత మరణానికి కారకులైన ఒకే కుటుంబంలోని ముగ్గురికి శిక్ష విధించింది. తలకొండపల్లి ఎస్సై ఏ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం పూల్‌సింగ్ తాండాకు పాత్లావత్ సురేందర్‌తో పాత్లావత్ సునీతతో వివాహం జరిగింది. వివాహ సమయంలో ఐదు లక్షల నగదు కట్నం రూపంలో రూపంలో రెండుతులాల బంగారు ఆభరణాలు ఇచ్చారు. వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె పెళ్లయిన రెండు సంవత్సరాలు సంతోషంగా జీవించారు. తర్వాత ఆమె భర్త సురేందర్ అత్తగారు పాత్లావత్ పీక్లి సురేందర్ చెల్లెల్లు సంతోష ముగ్గురు కలిసి అదనపు కట్నం తీసుకురా అని రోజు శారీరకంగా మానసికంగా వేధించారు. దాంతో సునీత తేది 10.01.2021 రాత్రి 7గంటలకు ఇంట్లో ప్యానకు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్కు తరలించారు. తదుపరి కసు దర్యాప్తు పూర్తయిన తర్వాత ఐఓ అయిన ఏసిపి కుశాల్కర్ షాద్‌నగర్ ఎల్బీనగర్ కోర్టులో చార్జి దాఖలు చేశారు. ఈ మేరకు సోమవారం సాక్ష్యాధారాలను పరిశీలించిన తొమ్మిదవ తరగతి జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి హరీష తీర్పు వెల్లడించారు. ముగ్గురికి జీవిత కాలపు శిక్ష మరియు 50 వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. అని ఎస్‌హెచ్ ఓ ఎస్సై ఏ శ్రీకాంత్ తెలిపారు.

### సిబ్బందిని అభినందించిన ఉన్నతాధికారులు

ఈ కేసును దర్యాప్తు చేసిన ఏసిపి కుశాల్కర్ షాద్‌నగర్ ఎస్ఐ వరప్రసాద్ మరియు పర్యవేక్షక అధికారి ప్రమోద్‌కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అమంగల్‌లను సరైన సమయంలో సాక్షాలను కోర్డువ్ద బ్రీఫింగ్ చేసిన అధికారులు పంకజ అలివేలు ఏఎస్ఐ లైసెన్ ఆఫీసర్ జానయ్యను హత్య కేసులో నిందితునికి శిక్ష పడడానికి కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్ కుమార్‌ను పోలీసు ఉన్నతాధికారులు అభినం దించాలరని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## పోచమ్మతల్లి దేవాలయాల నిర్మాణాకి సిమెంట్ అందజేత



**తలకొండపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త** జై పోచమ్మ తల్లి గట్టుఇప్పలపల్లి పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి మంగళవారం తొండలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కన్ని యూత్ లీడర్ నావం తు సహాయం అంటూ 20 సిమెంట్ బ్యాగులను ఇప్పించడం జరిగింది. దేవాలయ నిర్మాణానికి గ్రామంలో మెమో ఏ కార్యక్రమం చేసిన వారు తప్పకుండా సాహయ సహకారాలు అధిస్తున్నారు. దైవ కార్యంలో ను న్ను భాగస్వామ్యం చేసిందుకు నాకు సంతోషంగా ఉంది అని అనడం జరిగింది. ఇంకా ఏమైనా సహాయం కావాలన్న నేను ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జినుకుంట్ల భాస్కర్ ప్రశాంత్‌రెడ్డి ఆర్ అంజయ్య ఆర్‌జాన్ పి నరసింహ ఎన్ అంజయ్య జి బాలస్వామి రమేష్ మహేష్ తద్ధితరులు పాల్గొన్నారు.

## కేజిరెడ్డి కళాశాలలో ఉచిత రక్తదాన శిబిరం



**మొయినాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త** కేజిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కేజిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యొక్క టెక్నాలజీ యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాపిటల్ హైదరాబాద్ బాగస్వామ్యంతో సోమవారం కేజిరెడ్డి క్యాంపస్‌లో పరిశోధనశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సత్యనారాయణ రెడ్డి ఆరిస్టాటిల్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం రత్నంచారి పాల్గొన్నారు. మల్లారెడ్డి అధ్యాపకులు అంద రికీ కళాశాల విద్యార్థులను రక్తదానం చేయడానికి ప్రోత్స హించారు.

## వర్గీకరణ విజయోత్సవ ర్యాలీకి మాదిగలంతా తరలిరండి : మహేందర్ మాదిగ



**మొయినాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త** ఎమార్పీఎస్ ఆయుర్వేదించిన నాటి నుంచి నేడు హైకోర్టు తీర్పు వరకు 30 ఏళ్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సుదీర్ఘ ఉద్యమానికి ఫలితంగా 30 ఏళ్లు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వివిధ రాజకీయ అగ్రకుల పార్టీలో వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగను ఎమ్మార్పీఎస్‌ను ఎంత అనగదొక్కాలని చూసిన ఉవెత్తున ఎగిసిపడే అలలాగా ఆకాశాన్ని తాకేటట్లు ఉద్యమాలు చేసిందని ఈ సందర్భంగా మొయినాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొండగట్టు మహేందర్‌మాదిగ అన్నారు. 30 ఏళ్ల వర్గీకరణ సుదీర్ఘ పోరాటం ఫలితం దక్కిందని సహకరించిన ఢిల్లీ పెద్దలను కలిసి తిరిగి వస్తున్న మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడులును ఎదుర్కోవడానికి వేలాదిగా హైదరాబాద్‌కు తరలిరావాలని ఈ సందర్భంగా మాదిగలకు ఆయన పిలుపునిచ్చారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మేడ్చల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** కష్టపడి చదువుకుని జీవితంలో ఎదిగిన పూర్వ విద్యార్థులు నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్ అన్నారు. మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో గల డిఆర్ఎస్ ఇంటర్నేషన్ స్కూల్‌లో ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని, వారి వారి స్థితిగతులను, బాగోలను ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనె ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని అందుకనుగుణంగా ముందుకు సాగినప్పుడే జీవితంలో ఎదుగుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి సమాజంలో బహుముఖ ప్రజ్ఞాశాలులుగా ఎదిగి దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గార్వ్ ఆగర్వాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి కృషి : దీపికా నర్సింహరెడ్డి



మేడ్చల్ మున్సిపాలిటీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికా నర్సింహరెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మున్సిపాలిటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని అన్ని వార్డుల్లో ప్రజలకు మౌళిక వసతులను సమకూర్చుతున్నామని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపికా నర్సింహరెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీలోని 4వ వార్డు పరిధి అర్చన కాలనీలో రూ 18 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మిణ పనులకు చైర్ పర్సన్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ పాలకవర్గ సభ్యుల సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. వార్డుల వారిగి అవసరమగు పనులను, ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం పని చేస్తున్నామని తెఇపారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వానా కాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గణేష్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**మొయినాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త** మండల పరిధిలోని చిలుకూరు శ్రీసురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం చుట్టూ సిసి రోడ్డును చిలుకూరు దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి సిసిరోడ్డు దాత జగిత్యాల కృష్ణయ్య సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో చిలుకూరు గౌడ సంఘం అధ్యక్షుడు సుభాష్‌గౌడ్ కురు మ సంఘం మండల అధ్యక్షుడు దర్గా నరేందర భక్తులు పవన్‌కుమార్ రమేష్‌గౌడ్ జీనుకుంట జనార్దన్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాంపల్లి సంతోష్‌కుమార్ చారి భారతీయ జనతాపార్టీ విలేజ్ అధ్యక్షుడు యాదగిరి బండారి విక్రమ్‌రెడ్డి సంజిత్ రెడ్డి నరేష్ అభిలాష్ గౌడ్ విగ్నేష్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్



మొక్కలను నాటిన వెంకటగోపాల్, ఎస్‌కె రెడ్డి, కౌన్సిలర్

**శామీర్‌పేట, ఆగస్టు 12, ప్రభాతవార్త** దేవరయాంజాల్‌లోని శ్రీహనుమాన్ దేవాలయం ప్రాంగణంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్, హకీంపేట్ ఎయిర్‌పోర్టు స్క్వాడ్రన్ లీడర్ ఎస్‌కె రెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఇ.ఉమశ్రీనివాస్, మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, కౌన్సిలర్ కె.నర్సింగ్‌రావు, పలువురు పాల్గొని మొక్కలను నాటారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 16వ వార్డు పరిధిలో ఉన్న దేవరయాంజాల్‌లోని శ్రీహనుమాన్ ఆలయంలో ముందుగా వారు పూజలు చేసి శ్రీఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆ తరువాత వనమహోత్సవంలో భాగంగ మొక్కలను నాటారు. దీనిలో వారితో పాటు ఎయిర్‌స్టేషన్ హకీంపేట్ జూనియర్ ఆఫీసర్ బాబురావు, మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, నాయకులు బి.నర్సింగ్‌రావు, టీచర్ నర్సింహ్మారెడ్డి, మాజీ ఎంపిటిసి బి.కల్యాణి, హనుమాన్ యూత్ సభ్యులు, సెంట్‌మేరీస్ స్కూల్ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. శ్రీహనుమాన్ ఆలయంలో బిల్వపత్రం, ఉసిరి, పనస, మామిడి, తమలపాకు, వివిధ రకాల పువ్వుల మొక్కలను నాటారు.

## తూంకుంట మున్సిపల్ టిపిఓ కరుణాకర్ బదిలీ

**శామీర్‌పేట, ఆగస్టు 12, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపల్ టిపిఓ కరుణాకర్ బదిలీ అయ్యారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న టిపిఓ కరుణాకర్‌ను కమిషనర్ వెంకట గోపాల్ సన్మానించి అభినందించారు. టిపిఓ నారాయణఖేడ్‌కు బదిలీ కావటం జరిగిందన్నారు. దీంతో కమిషనర్‌తో పాటు మేనేజర్ శ్రవణ్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొని సన్మానించి అభినందలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**శామీర్‌పేట, ఆగస్టు 12, ప్రభాతవార్త** పోతాయిపల్లి చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం సమయంలో పోతాయిపల్లి చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా ఒక బైక్‌పై ముగ్గురు వస్తూ బైక్ నడుపుతున్న వ్యక్తి అతివేగంగ అజాగ్రత్తగ నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డు దాటుతున్న జమ్ముల కేశవులు (54)ను ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో ఆయనకు తలకు, ఎడమకాలుకు తీవ్రంగా గాయాలకు గురికావటంతో వెంటనే గాంధీ హాస్పిటల్‌కు తరలించగ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న పవన్ చౌహాన్

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**షాద్‌నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య పోరాటంలో స్వాతంత్ర్యం మా జన్మహక్కని గొంతెత్తిచాటిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహాన్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతిగృహంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం విద్యార్థుల్లో చైతన్యం నింపిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, ఆజాద్, ఇంకా ఎందరో వీరుల ఆశయసాధన కోసం సంఘం ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాషాయకరణకు వ్యతిరేఖంగా సహజ విద్యావిధానం కోసం, విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల పక్షాన ఏఐఎస్ఎఫ్ నిలబడిందని అన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య, హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచాలని, యూనివర్సిటీల్లో వీసీలను నియమించాలని, స్కాలర్‌షిప్ రీయంబర్స్‌మెంటు విడుదల చేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని సంఘం పోరాడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ అధ్యక్షుడు విజయ్, ప్రధాన కార్యదర్శి ఆకాశ్ నాయక్, సంఘం సభ్యులు శివ, సాయి, నరేష్, శ్రీను, బాలిక విభాగం కన్వీనర్లు అంకిత, పూజ, స్వప్న, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి
### రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నర్సింహ్మా మాదిగ

**షాద్‌నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ విజయం తర్వాత ఆగస్టు 13వ తేదీ మందకృష్ణ మాదిగ హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా నిర్వహించే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పెద్దఎత్తున హాజరు కావాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నర్సింహ్మా మాదిగ పిలుపునిచ్చారు. మేధావులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలబడ్డ ప్రజాసామికవాదులు ఈ విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. 30 ఏళ్ళ సుధీర్ఘ పోరాటం చేసి విజయం సాధించిన మందకృష్ణ మాదిగకు మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులు ఘనంగా స్వాగతం పలకాలని కోరారు.

## తపాలా కార్యాలయంలో జాతీయ జెండాల విక్రయం



తపాల కార్యాలయంలో జాతీయ జెండాలు విక్రయిస్తున్న దృశ్యం

**కుల్కచర్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త :** హర్‌ఘర్ తిరంగాలో భాగంగా కేంద్ర ప్రభుత్వ తపాలా శాఖ ద్వారా 25 రుపాయలకు జాతీయ జెండాలు విక్రయిస్తున్నట్లు తపాలా శాఖ కుల్కచర్ల సహాయ పర్యవేక్షకులు కొత్త వెంకట్ తెలిపారు. సోమవారం వికారాబాద్ జల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలో జాతీయ జెండా విక్రయాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండాల విక్రయం కోసం పోస్ట్ ఆఫీసులో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ జండాలు కావలసినవారు మీ దగ్గరలోని సబ్‌పోస్ట్ ఆఫీస్‌లో బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులలో నేరుగా కొనుగోలు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కుల్కచర్ల కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మోత్కూరు వెంకటేష్ జాతీయ జెండాలు కొని ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాన్ ఎస్ సురేష్ వేణు భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు.

## పేదింటి ఆడపడుచులకు పెద్దన్నయ్య సిఎం రేవంత్‌రెడ్డి : ఎమ్మెల్యే శంకర్



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పెళ్లి కాని ఆడపడుచుల తల్లిదండులకు సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇచ్చి పెద్దన్నయ్య పాత్ర పోషిస్తుండడం గర్వకారణమని నందిగామ మండలం కాంగ్రెస్ సీనియన్ నేత పసుల బుచ్చయ్య అన్నారు. సోమవారం నందిగామ మండలం బండోని గూడ గ్రామానికి చెందిన నిరుపే కుటుంబానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల్యాణ లక్ష్మి చెక్కులు వెలుగులు నింపుతున్నాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్ ఉమ్మడి మండలాల మాజీఎంపిపి శిశంకర్ గౌడ్ మాజీ ఎంపిటిసి లు చంద్రపాల్‌రెడ్డి కొమ్ము కృష్ణ దేపల్లె కుమార్‌గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగనరసింహులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం
### స్వచ్ఛందంగా తరలివచ్చిన హిందూ బంధువులు

**వికారాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడి ని నిరసిస్తూ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో వికారాబాద్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలోని వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో వ్యాపారులు, పట్టణ ప్రజలు, హిందూ బంధువులు భారీ ఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు మా ధవరెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులను రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. బంగ్లాదేశ్ మతోన్మాద శక్తులు హిందువులపై, వారి ఆస్తులపై దాడులు చేసి దౌర్జన్యాలకు పాల్పడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన హిందువులపై దాడులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివరాజ్. కె.పి.రాజు, వివేకానంద్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, భూస శ్రీకాంత్, హిందూ ఐక్యవేదిక నాయ కులు చిగుర్లపల్లి రమేశ్‌కుమార్, రాచ శ్రీనివాస్‌రెడ్డి, బూస శ్రీకాంత్, కెరెల్లి ఆనంద్, అనిల్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, సాయిచరణ్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, ప్యాట శంకర్ పాల్గొన్నారు.



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ ఐక్య వేదిక నాయకులు

వార్తకు స్పందన



రోడ్డు పనుల ప్రారంభిస్తున్న అధికారులు

## రోడ్డు పనులు పునర్ ప్రారంభం

**కేశంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త** కేశంపేట మండల కేంద్రం నుంచి తొమ్మిది రేకుల వెళ్లే మార్గంలో సుందరాపురం నుంచి కాకునూరు వరకు రెండు కిలోమీటర్ల రోడ్డు అద్వాన్నంగా తయారై అనేక ప్రమాదాలు జరిగాయని జులై 26న వార్త పత్రికలో రోడ్డు ఇలా ప్రయాణం సాగేది ఎలా ప్రచురితమైన కథనానికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. రోడ్డు పనులు ప్రారంభించినందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్‌కు కాకునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకునూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కోదూరు శ్రీశైలం మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జట్టూరి నరేదర్ రెడ్డి కాకునూరు తాజా మాజీ ఉపసర్పంచ్ తైద పర్వతాలు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోదూరు రాములు గోపని భీమయ్య కోదూరు నర్సింలు ఎదురే మల్లేష్ ఎగిరే శ్రీశైలం తాళ్ల నరసింహులు గౌడ్ జట్టూరి నాగిరెడ్డి టేకుల మల్లేష్ పాల్గొన్నారు.

## మరణించిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
### సిసిఓ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య



**కేశంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ కేజీబివి పాఠశాలలో సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులర్పించారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని మినిమం టైం స్కేల్‌ను వెంటనే అమలు చేయాలని మరణించిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రామకృష్ణ కేజీబివి స్పెషల్ ఆఫీసర్ గౌస్య మరియు సిబంది పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం



**ధారూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సహజమని మండల అభివృద్ధి అదికారి నర్సింలు మండల పంచాయతీ అదికారి షఫీ ఉల్లాఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర భ్ంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగ్యి విధి నిర్వహణలో బదిలీలు సహజమని తాము పనిచేసే చోట అంకితభావంతో పనిచేసి అధికారులు ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అనంతరం వారికి పూలమాలలు శాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సురేష్ ఈసీ రమేష్ టెక్నికల్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులు పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఆధ్యాత్మిక చింతన అవసరం : ఎమ్మెల్సీ



బోరుమోటార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

**షాద్‌నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పల్లెల్లో ప్రజల మధ్య ఆధ్యాత్మిక చింతన పెరగాలని, దానివల్ల ప్రశాంతత నెలకొంటుందని, గ్రామ అభివృద్ధికి సహకరిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాసుమళ్లగూడ గ్రామంలో స్థానికుల అభ్యర్థన మేరకు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి సొంత నిధులతో బోరు మోటారు సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంగణంలో నూతన బోరు మోటార్‌ను ఎమ్మెల్సీ ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాసుమళ్లగూడ గ్రామ మాజీ సర్పంచ్ మాధవి రంగయ్య, మాజీ ఎంపీటీసీ బీష్వ రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, ఫరూఖ్‌నగర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగభూషణం, మాజీ వార్డు సభ్యులు, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్స్, నాయకులు, గ్రామపెద్దలు, మహిళలు యువకులు పాల్గొన్నారు.


### బహిరంగ ప్రకటన

యావన్మంది సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లైంట్ **శ్రీమతి ఉడుతల మల్లమ్మ D/o. లేట్ నక్కా నర్సయ్య మరియు ఇతరులు,** గౌరవనీయ I అడిషనల్ జిల్లా జడ్జి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వారి యొక్క ఫైల్‌పై O.S.No.51/2024 ప్రకారం నక్కా శివయ్య మరియు కుటుంబం పొలగోని కుమార్, బండి మహేశ్వర్ మరియు ఇతరులకు విరుద్ధంగా పార్టిషన్ మరియు వేర్పాటు స్వాధీనం కొరకు స్యూట్ ఫైల్ చేసారు. ఆ దావాకు సంబంధించి షెడ్యూల్ భూమి మొత్తం ఎక.19-27 గుంటలు విస్తీర్ణం సర్వే నం.లు 32, 33, 34, 35, 36, 37 కలిగి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఇస్మాయిల్‌ఖాన్‌గూడా గ్రామం వద్ద ఉన్నది మరియు సదరు దావా పెండింగ్‌లో ఉన్నది. పొలగోని కుమార్ మరియు ఇతరులు పైన పేర్కొన్న దావా పెండెన్సీ విషయాన్ని మరియు పై నిజాలను బయటపడకుండా దాచివేస్తూ ఆ స్యూట్ షెడ్యూల్ ఆస్తితో, డీల్ చేయడానికి తీవ్ర ప్రయత్నాలతో అమాయకులైన వ్యక్తులతో సేల్ డీడ్స్ సృష్టించడం ద్వారా బహు విధాల లిటిగేషన్‌లు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. అందువలన సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు భూములకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు, లేదా పైన పేర్కొన్న సదరు భూములకు సంబంధించి పైన పేర్కొన్న సదరు వ్యక్తులతో ఎటువంటి విక్రయ వ్యవహారాలలో ప్రవేశించకూడదని తెలియజేయడమైనది. మరియు ఈ ప్రకటన ప్రచురింపబడిన తర్వాత, ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు అటువంటి లావాదేవీలకు పాల్పడే సాహసానికి తెగిస్తే ఆ విధమైన లావాదేవీలు చెల్లనివి, నల్ అండ్ వాయిడ్‌గా చట్టం దృష్టిలో రద్దు అయినవిగా మా క్లైంట్స్ పై ఏ విధంగాను బైండింగ్ కలిగి ఉండవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**M/s. వెంకట స్వామి గుప్తా**
**B. సదానంద్ గౌడ్**
**న్యాయవాదులు**
R/o. కర్మాన్‌ఘాట్, రంగారెడ్డి జిల్లా,
ఫోన్: 8519882372



రిటైర్డ్ డిఎస్పీ బంటు రాములు,బేరి రాంచెందర్,బందయ్యలను సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు

## పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తా

### విశ్రాంత డిఎస్పీ బంటు రాములు

**పూడూరు, ఆగస్టు 12, ప్రభారవార్త ;** పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని విశ్రాంత డిఎస్పీ,దాత బంటు రాములు పేర్కొన్నారు. పూడూరు మండల పరిధిలోని కద్మూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు విద్యావాలంటీర్లను అందిస్తున్న విశ్రాంత డిఎస్పీ బంటు రాములును సోమవారం ఉపాధ్యాయులు,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత రాములు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతిఒక్కరి సహాకారం అవసరమన్నారు.తాను కడుపేదరికంలో ఉండి విద్యాభ్యాసంకోసం చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నానని గుర్తు చేశారు.తన మరణానంతరం కూడా తన తల్లిదండ్రులపేరుపై నడుపుతున్న వెంకటయ్య,జయమ్మల చారిట్రబుల్ ట్రస్టుద్వారా సేవలు అందించేందుకు తన కుమారులకు సూచించినట్లు వివరించారు.బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రాంచెదర్‌యాదవ్ మాట్లాడుతూ కన్నతల్లిని,జన్మనిచ్చిన భూమిని మరువకూడదన్న ఉద్దేశం తో విశ్రాంత డిఎస్పీ బంటు రాములు పాఠశాల అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయమన్నారు.ప్రధానోపాధ్యాయులు మోజెస్, మాజీ ప్రధానోపాధ్యాయులు క్రిష్ణ మాట్లాడుతూ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలకు మంచినీటి సౌకర్యంతో పాటు ఇతర వసతుల కల్పనకు ఆర్థికసహాకారాన్ని అందిస్తామని దాతలు మొర్రి చిన్నబందయ్య,పోలీస్ మల్లేష్‌లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సంపత్,నగేష్,అనూష,నాయకులు ఎస్‌డి గౌస్, అబ్బల్, వెంకట్‌స్వామిగౌడ్, పోచయ్య, శ్రీనివాస్, వెంకట్‌కుమార్‌గౌడ్, శ్రీశైలం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిసిలకు హామీ ఇచ్చిన అమలు చేయాలి

### రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షుడు రాంచందర్‌యాదవ్

**పూడూరు, ఆగస్టు 12, ప్రభారవార్త ;** కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో బిసిలకు హామీ ఇచ్చిన 42శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భేరి రాంచెందర్‌యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని కద్మూరు జిల్లా పరిషత్తు ఆవరణలో గ్రామ స్తులతో కలిసి బిసి రిజర్వేషన్ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమీషన్ ద్వారా గతంలో బిసిలకు 27శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాయన్నారు. ప్రస్తుతం దామాషా ప్రకారంగా బిసిలకు 42శాతాన్ని రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,అదే విధంగా 40సూత్రాలను అమలు పరుచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల మండల్ డేగా వారోత్సవాలు జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సాయన్న,రిటైర్డు డిఎస్పీ రాములు,వివిధ పార్టీల నాయకులు వెంకట్‌కుమార్‌గౌడ్,అనంతయ్య,శ్రీనివాస్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టిఎఫ్ఐ జెండా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు గోపాల్‌నాయక్

**కడ్తాల్,ఆగస్టు 12 ప్రభాతవార్త :** టిఎస్ యుటిఎఫ్ కడ్తాల్ మండల శాఖ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనం ముందు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఉపాధ్యాయులతో కలిసి ఎస్‌టిఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. గోపాల్‌నాయక్ మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ సంఘం దేశ వ్యాప్తంగా టీచర్ల సమస్యలపై పోరాడుతుందని వారన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎ. మల్లయ్యగౌడ్, ఉపాధ్యక్షురాలు కౌసల్య, కోశాధికారి విజయ్‌కుమార్, యుటిఎఫ్ నాయకులు భాగ్యలక్ష్మి, రవిందర్‌రెడ్డి, బుచ్చమ్మ, నర్సింగరావు, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేత



ఎలక్ట్రికల్ అధికారి నరెందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

**కడ్తాల్,ఆగస్టు 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తండా రైతులు సోమవారం సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి మండల కేంద్రంలో విద్యుత్ అధికారి నరెందర్‌కు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు గురించి వినతి పత్రం సమర్పించారు. గతంలో రైతులు 16 డిడిలు కట్టారు. లో ఓల్టేజి సమస్య ఉన్నందున రైతుల పంటలు ఎండిపోతున్నాయని విద్యుత్ అధికారులు 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి పంటలను కాపాడాలని వారు కోరారు. కార్యక్రమంలో భాస్కర్, శ్రీను, శంకర్, రవి, డాక్య బాలు, హన్మా పాల్గొన్నారు.

మొగిలిగిద్ద గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ దామోదర్

**మర్పల్లి, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మర్పల్లి ఎస్ఐ దామోదర్ తెలిపారు. సోమ వారం మండలంలోని దామరకుంట గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో సైబర్ నేరాలు, దొంగతనాలు జరుగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గంజాయి, పేకాట ఆడినట్లయితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, ఎవరైనా గుట్కాలు, మత్తు పదార్థాలు అమ్మినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే రోడ్డు నిబంధనలు తప్పనిసరి పాటించాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామాల్లోని ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మవద్దని, మూఢ నమ్మకాలు నమ్మడం వల్ల సమయంతో పాటు డబ్బు వృధా అవుతుందన్నారు.

### స్పెషల్ రక్షాబంధన్

ఈ రక్షాబంధన్‌కు అమెజాన్ ఇన్ కాడ్బరీచే సశక్తమైన తమ ప్రత్యేకమైన రక్షాబంధన్ స్టోర్‌తో ఆగస్టు 20 వరకు లైవ్ చేసేందుకు తోబుట్టువుల పండుగ సంబరాలను మరింత ప్రత్యేకంగా తయారు చేయడానికి సిద్ధంగా ఉన్నది. రాఖీలు చాక్లెట్లు స్మార్ట్‌ఫోన్లు, గృహాలంకరణ ష్యాషన్ తదితర గిఫ్టింగ్ ఆప్షన్లతో భారీగా ఆదా చేసుకోవచ్చు.

# పట్టణ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అమోగం

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :** పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మొట్ట మొదటి సారి ఎన్నడూ లేనివిధంగా షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో అందరిని భాగస్వాములను చేస్తూ అందరి గురుతర బాధ్యతను పెంచుతున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్యతో పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, భీశ్వ కిష్టయ్య, బీజేపీ నేత అందె బాబయ్యలకు, మేధావులకు, అన్ని ప్రజా సంఘాల నాయకులతో పాటు తదితర నేతలకు శ్రీ దుర్గా మాత మోటార్ డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచూరి విజయేందర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ చౌరస్తా సుందరీకరణ అదేవిధంగా విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలందరిని భాగస్వాములను చేస్తూ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ షాద్‌నగర్ రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అభివృద్ధి చేసి చూపించాలనే పట్టుదలతో పటిష్టమైనటువంటి ఆలోచన విధానంతో భేషజాలు పక్కన పెట్టి ఆత్మీయంగా అందరినీ పలకరించి అభివృద్ధిలో అందరి సూచన సలహాలను పాటిస్తూ, అభివృద్ధిలో ప్రజలందరూ సహకరించాలని కోరుతు సరికొత్త ఒరవడి సృష్టిస్తున్న మన ఎమ్మెల్యే శంకర్‌తో పాటు అభివృద్ధికి సహకరిస్తున్న మాజీ ఎమ్మెల్యేలకు మరొక్కసారి అసోసియేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ చూరస్తా సుందరీకరణ జరిగి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైతే షాద్‌నగర్ పట్టణం అభివృద్ధి పథంలో తొలి అడుగు వేస్తుందని అన్నారు. ఇప్పుడు అందరి భాగస్వామ్యం సహకారం అవసరమవుతుందని అందరూ కలిసి కట్టుగా రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చిన నాడే నియోజకవర్గ అభివృద్ధి సైతం సులవుగా, మారుతుందని ప్రజలందరూ కోరుతున్నారని వారి కోరిక మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిస్వార్థంగా పనిచేస్తూ సఫలీకృతం అవుతున్నారని అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, బీజేపీ పార్టీలతో పాటు మిగతా పార్టీలు కూడా ఈ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మిగతా విపక్ష నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డితో పాటు పలు శాఖల చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు అందరూ ఈ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పట్టణ అభివృద్ధికి సహకరించాలని డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు రాచూరి విజయేందర్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా అభివృద్ధికి అందరు సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా అన్ని రాజకీయపార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు మేధావులు, భవన యజమానులు, అందరూ ప్రభుత్వానికి అండదండగా నిలవాలని కోరారు.

## శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి రూ.51 వేల విరాళం



50వేల విరాళం అందజేస్తున్న చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి

**షాద్‌నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మొగిలిగిద్ద గ్రామంలో నూతనం గా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి 51వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఆయన తండ్రి చల్లా నర్సింహ్మారెడ్డి జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని లింగారెడ్డిగూడలోని తన స్వగృహంలో అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా వెంకటేశ్వర్‌రెడ్డిని

## జాతీయ జెండాను గౌరవించని వారు దేశంలో ఉండడం అవసరమా : ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జాతీయ జెండాను గౌరవించని వారు దేశంలో ఉండడం అవసరమా అని మెదక్ ఎంపి రఘునందన్‌రావు ప్రశ్నించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి బిజెవైఎం జిల్లా అధ్య క్షుడు నీలం దినేష్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపి రఘునందన్‌రావు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకొని ప్రదర్శించారు. పాత బస్టాండు సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపి మాట్లాడారు. స్వాతంత్ర్య వచ్చి ఏడున్నర దశాబ్దాలు అవుతున్నం దున ప్రతి వ్యక్తి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారని తెలి పారు. బంగ్లాదేశ్ ప్రధాని దేశానికి వచ్చి శరణు కోరుతుందంటే దేశ బలమేంటో అర్థం చేసు కోవాలన్నారు. 140 కోట్ల మంది ప్రజలు జాతీయ జెండా తమ ఇంటిపై ఎగురవేయాలన్నారు. ఏ దుర్మార్గుడు అయితే జాతీయజెండా ఎగుర వేయ పాలస్తీనా జిందాబాద్ అని పార్లమెంటులో నినాదాలు చేస్తాడో అలాంటి వాళ్లని దేశంలో పోటీ చేయకుండా ఉండేం దుకు చట్టం తేవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగాడి మోహన్‌రెడ్డి, అంబటి బాలేష్ గౌడ్, రామచంద్రరావు, రామచంద్రారెడ్డి, విద్యాసాగర్, విభీషన్‌రెడ్డి, నరేష్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్దిపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు మిద్దె రవి, మహిళా నాయకురాలు సంతోషి తదితరులు సిద్దిపేట నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు సక్షమంలో హైదారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మైనంపల్లి హన్మంతరావు పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, కౌన్సిలర్ రియాజ్, పార్టీ నాయకులు సాకి అనంద్, బుచ్చిరెడ్డి, అలకుంట మహేందర్,సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌కు వైద్య బ్రహ్మ అవార్డు అందజేత

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 12,ప్రభాతవార్త :** సిద్దిపేట లోహిత్ సాయి ఆసుపత్రి నిర్వాహకుడు లాప్రోస్కోపిక్, జనరల్ సర్జన్ డాక్టర్ అమిరిశెట్ట భాస్కర్‌కు వైద్య బ్రహ్మ బిరుదు అందుకున్నారు. లలిత కళా సమాఖ్య సేవా సామాజికి సంస్కృత సంస్థ హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో గల హరిహార కళాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ చేసిన సామాజిక కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలకు గానూ వైద్య బ్రహ్మ బిరుదు అందజేశారు. సుమారు వందకు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. స్వర్ణ కంకణము మెడల్‌తో పాటు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు లయన్ విజయకుమార్, కార్యదర్శి మహేంద్రవాద వెంకటేశ్వరావు, వివిధ రంగాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకే ఆటల పోటీలు

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేంకుకే ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేముల గణేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్‌కళాశాలలో స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థు లకు ముందస్తు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు వారిలో ఉన్న ప్రతిభను బయటకు తీసేందుకు ప్రతీ సంవత్సరం విద్యార్థులకు ఇలాంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృదం సుజాత,రాజేంద్రప్రసాద్,సమత,మనుషతో పాటు అధ్యాపక బృధం అరుణతో పాటు తదితరులు ఉన్నారు.

## గజ్వేల్ బంద్‌ను విజయవంతం చేయాలి

**గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** గజ్వేల్ బంద్‌ను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధరం గురువారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు మనోహర్‌యాదవ్‌లు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడికి నిరసనగా, అక్కడఉన్న హిం దువులకు మద్దతుగా గజ్వేల్ బంద్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ ఐక్యత ర్యాలీలో హిందువులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు. ఈ బంద్‌కు బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, పట్టణ ఉపాధ్యక్షుడు నాయిని సందీప్, రోహిత్, నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

### నియోజవకర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముత్యాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్‌లు పిట్ల కనకయ్య, కోటగిరి పాపయ్య, వార్డు మాజీ సభ్యులు ఎల్లం, గోపాని చంద్రం, వజ్రవ్వ, రైతు సంఘం ఉపాధ్యక్షులు జగన్‌రెడ్డి, నాయకులు లింగవ్వ, నిర్మలా, నర్సవ్వ, రాజులతో పాటు 200 మంది బిఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి హరికృష్ణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు దుర్గయ్య, అంజిరెడ్డి, రాములుర, రాజ్‌మహ్మద్, మహేందర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, శ్రీకాంత్, సదాశివరెడ్డి, బుచ్చిరెడ్డి, కలీం, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## తంజుముల్ మజీద్ కమిటీ చైర్మన్‌గా మతిన్ ఎన్నిక

**గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):**

గజ్వేల్ పట్టణంలో తంజుముల్ మజీద్ కమిటీ ఎన్నికలు ఆదివారం ఉత్కంఠభరితంగా సాగాయి. వారం రోజుల నుండి స్థానిక సంస్థల ఎన్నికలను తలపించే రీతిలో అభ్యర్థులు విస్తృత స్థాయి ప్రచా రం నిర్వహించారు. పాత మజీద్ వద్ద పోలింగ్ నిర్వహించగా తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షు నిగా సయ్యద్ మతీన్ 1143 ఓట్లు సాధించి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో సయ్యద్ మతీన్‌తోపాటు హైదర్ ఎక్బాల్ పోటీపడగా మొత్తం 1203 ఓట్లకు గానూ సయ్యద్ మతీన్‌కు 1143 ఓట్లు రాగా సమీప అభ్యర్థి ఎక్బాల్‌కు 54 ఓట్లు, 6 చెల్లని ఓట్లు పోలయినట్లు ఎన్నికల అధికారులు గుర్తించారు. మజీద్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ మతీన్ మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ముస్లింల సంక్షేమానికి కృషిచేస్తానని, వివిధ మజీదుల్లో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తానన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో పేద ముస్లింల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతానన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సయ్యద్ మతీన్‌ను శాలువాతో సన్మానించారు. ఆయనతోపాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సి పల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మజీద్ కమిటీ మాజీచైర్మన్లు సాజిద్‌బేగ్, సయ్యద్ యూసుఫొద్దీన్, జాఫర్‌ఖాన్, నాయకులు జహీర్, రియాజ్, గౌసొద్దీన్, సర్దార్‌ఖాన్, సమీర్, ఆరిఫ్, వజీర్‌ఖాన్, శివారెడ్డి, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సందీప్‌రెడ్డి, మోహన్ తదితరులు ఘనంగా సన్మానించి అభినందించారు. సయ్యద్ మతీన్ గెలుపొందడంతో మైనార్టీ నాయకులు పట్టణంలో పెద్దఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## సమరశీల ఉద్యమాల సారధి ఎఐఎస్ఎఫ్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

మరశీల ఉద్యమాలసారధి అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) అని ఆ సంఘం మాజీ రాష్ట్ర నాయకులు,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవవన్ అన్నారు.సోమవారం రోజున ఎఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద శ్వేత అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా పవన్ మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి విముక్తి కోసం,దేశానికి స్వతంత్ర్యం తీసుకురావడమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లక్నోలోగల బెనారస్ యూని వర్సిటీలో ఆవిష్కరించిందన్నారు. దేశ స్వతంత్ర్యం కోసం నాలుగు వేల మంది ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అమరులయ్యారని గుర్తు చేశారు. స్వతంత్ర్యం తర్వాత సైతం 89 సంవత్సరాలుగా చదువుతూ పోరాడు,చదువుకై పోరాడు అనే నినా దంతో నిరంతర పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్,జిల్లా సహాజకార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్,ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు శంకర్ ,సిఐటియూసి నాయకులు లక్ష్మణ్,మిట్టపల్లి సుధాకర్, నాయకులు నవీన్,అనిరుద్, శ్రీనివాస్, రాజేందర్, రమేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం సంఘం జిల్లా సహాయ కార ్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్వేత అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం రాక ముందే ఏర్పడి దేశ స్వతంత్ర్యం కోసం పోరాటాలు నిర్వ హించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్మంలో సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు బానోతు నవీన్, అరుణ్, శ్రీనివాస్, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి, ఉపాధ్యాయునికి సన్మానం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 12,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నాయిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పంచాయతీ కార్యదర్శులు బదిలీపైవెళ్లగా వారిని సోమవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి కల్పన బదిలీపై చేగుంట మండలం కొండాపూర్‌కు వెళ్లగా, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి హవేళీఘనపూర్ మండలం ఫరిద్‌పూర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. వారు బదిలీపై వెళ్తుండగా గ్రామస్తులు బావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ బంద్ ప్రశాంతం

### పట్టణంలో భారీ ర్యాలీ

**జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా జహీరాబాద్ పట్టణంలో సోమవారం హిందూ సంఘాలు నిర్వహించిన పట్టణ బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పట్టణంలో హిందూ సంఘాల నాయకులు వ్యాపార సంస్థలను, విద్యా సంస్థలను బంద్ చేయించి పట్టణంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. హిందూ సంఘాల నాయకులు చేతుల్లో కాషాయ జండాలను పట్టుకుని బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడంతో పట్టణం మారుమ్రోగింది. హిందువులపై దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, వ్యాపారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఆర్ రంగనాథన్ జయంతి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతి సందర్భంగా నేషనల్ లైబ్రేరియన్స్ డేను సోమవారం ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో గ్రంథపాలకులు డాక్టర్ ఆవులపాటి వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి మాట్లాడుతూ ఎస్ఆర్.రంగనాథన్ దేశంలో లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, సీనియర్ అధ్యాపకులు కమలా క్రిష్టియానా, కస్తూరిభాయి, సుజాత, జయరాజు, టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి

### హుస్నాబాద్ సిఐ కోంద్ర శ్రీనివాస్

**కోహెడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండడంతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోంద్ర శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ సదువాల తిరుపతితో కలసి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సామాజిక మాధ్యమాలు వాటి ప్రభావం, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, మహిళా రక్షణ, సెల్ఫ్ డిఫెన్స్, విద్యార్థి చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్, గంజాయి, సీసీ కెమెరాల వినియోగం, ఈవిటీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మయ్య, షీటీమ్ బృందం సదయ్య, స్వప్న, ప్రశాంతి, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఛైర్మన్ దంపతులు.

## పరమశివుడికి పూజలు చేసిన మున్సిపల్ ఛైర్మన్ దంపతులు

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :** శ్రావణమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులోని ఈశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయంలో మున్సిపల్ ఛైర్మన్ కొందూటి నరేందర్, కొందూటి మహేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి పంచామృత అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరినట్లు మున్సిపల్ ఛైర్మన్ నరేందర్ తెలిపారు.

## సుస్తి చేసి పాడి ఆవులు మృత్యువాత

### తీవ్ర దు:ఖంతో రైతు ఆందోళన



మృత్యువాత పడ్డ ఆవుల వద్ద రోదిస్తున్న రైతులు

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :** రెక్కాడితే గానీ డొక్కాడని ఓ నిరుపేద పాడి రైతుకు తీవ్ర విషాదం మిగిలింది. రెండు పాడి ఆవులతో జీవనం కొనసాగిస్తున్న రైతుకు సదరు ఆవులు అనారోగ్యంతో మృత్యువాత పడడంతో ఆదుకోవాలని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సుస్థితో రెండు పాడి ఆవులు ఒకేసారి మృత్యువాత పడిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండలం విఠ్యాల గ్రామంలో చోటు చేసుకుంది. పాడి రైతు బోయలింగం తెలిపిన వివరాల ప్రకారం... గత రెండు నెలల కిందట మూడు లక్షల వెచ్చించి సర్దార్ నగర్ అంగడిలో రెండు ఆవులు కొన్నానని తెలిపారు. కొన్న రెండు ఆవులు సోమవారం అనారోగ్యంతో చనిపోవడంతో రైతు బోయలింగం అతని భార్య, నీలమ్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇన్ని రోజులు తాము ఈ అవుల పైనే జీవనం కొనసాగిస్తున్నామని ఆకస్మాత్తుగా తమ పాడి ఆవులు చనిపోవడంతో తమకు జీవనాధారం కరువైందని ప్రభుత్వం, దాతలు పెద్ద మనస్సుతో ఆదుకోవాలని కోరుతున్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గ్రామ పెద్ద మాజీ డీప్యూటీ సర్పంచి రైతులకు సహాయం చేస్తే వారిని ఆదుకున్న వారిమవుతామని ఆయన పిలుపునిచ్చారు.


## సంఘం పటిష్టంగా ఉంటే సమస్యలకు పరిష్కారం



**కందుకూరు, అగస్టు 12, ప్రభాతవార్త:** డిఎస్‌సి నియామకాలకు ముందే జిల్లాలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగునంగా రేష్నలైజేషన్ చేయాలని తక్కువ విధ్యార్థులు ఉండి ఎక్కువ మంది టీచర్లు ఉన్నస్తానంనుండి అదనపు టీచర్‌లను ఎక్కువ విధార్థులు ఉన్న పాఠశాలకు కేటటాయించాలని అతరువాత ఉన్న ఖాలీలను నియామకం అయ్యే కొత్త టీచర్‌లతో బర్తీ చేయాలని పిఆర్‌టియుటిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ టీచర్స్ అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. పిఆర్‌టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా సోమవారం కందుకూరు మండల పరిదిలోని వివిద పాఠశాలు తిరిగారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతు ప్రతి విద్యార్థికి ఉత్తమమైన విద్య అందాలంటే అన్ని పాఠశాలలో తగినంత మంది ఉపాద్యాయులు ఉండాలన్నారు. అది జరగాలంటే ముందుగా పాఠశాలలలలో రేష్నలైజేషన్ విదానంఅమలు జరగాలన్నారు. రేష్నలైజేషన్ విదానంవల మారుమూల ప్రాంతాలలో ఉన్న పాఠశాలలలో విద్యార్థులు అదనంగా ఉన్న పాఠశాలలకు తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలనుండి ఎక్కువ మంది పనిచేసే ఉపాద్యాయులకు స్థానచలనం ఇచ్చి బర్తిచేయవచ్చున్నారు. దానివలన ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విధ్యార్థులకు నాన్యమైన విధ్యాబోదన అందే అవకాశంఉంటుందన్నారు. జిఒ నెంబర్ 11, 12 సవరించి బిఈడి అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పిఎస్‌హెచ్ఎం పోస్టులు అందించాలన్నారు. ఈ పోస్టులు ఎన్ని ఉన్నాయో వెంటనే ప్రకటించాలన్నారు. పిట్మేంట్ 50 శాతం పిఆర్‌సి ఇవ్వాలని పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలని పెండింగ్ డిఎలను వెంటనే విడుదలన చేయాలని జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు,ఉపాద్యయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియుటిఎస్ ముందుంటుందని ఉపాద్యాయులు తమ సభ్యత్వాన్ని ఇచ్చి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ఉపాద్యాయబృందం జి బుచ్చయ్యదేవేందర్‌నాయక్, సల్మాన్‌గోవ ర్ధన్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, లాక్ష్మారెడ్డి, మల్లికార్జున్, హరిప్రసాద్, రాముగౌడ్,జయసింహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఉన్నత చదువు కోసం పదివేలు ఆర్థిక సాయం

**షాద్‌నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** షాద్‌నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది బీరంగూడ జగన్మోహన్‌రెడ్డి ఓ పేద విద్యార్థినికి విద్య కోసం ఆర్థికసాయం చేశారు. సోమవారం పట్టణానికి చెందిన మేడిశెట్టి ప్రకాష్ గుప్త కుమార్తె భవానీ హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ నాలుగవ సంవత్సరం చదువుతుంది. ఫీజు కట్టడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు సమాచారం తెలుసుకొని ఆ పేద విద్యార్థినికి పదివేల తక్షణ ఆర్థికసాయం చేశారు.



పదివేల నగదు అందజేస్తున్న న్యాయవాది బీరంగూడ జగన్మోహన్‌రెడ్డి